ప్రయాణంలో ఉపవాసం పాటించడం పుణ్యప్రదము మరియు తఖ్వా కాదు

జాబిర్ ఇబ్నె అబ్దుల్లాహ్ రదియల్లాహు అన్హుమా ఉల్లేఖన: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ ఒక ప్రయాణంలో ఉండగా చాలామంది ఒకచోట కూడి ఒక వ్యక్తికి నీడను కల్పిస్తున్నారు,అది చూచి ప్రవక్త అది ఏమిటి ?అని అడిగారు అక్కడ ఉన్నవారు ‘అతడు ఉపవాసి’ అని చెప్పారు, ప్రవక్త సమాధానమిస్తూ; ప్రయాణంలో ఉపవాసం పాటించడం పుణ్యప్రదము మరియు తఖ్వా కాదు అని చెప్పారు, ముస్లిం హదీథు నమోదు ప్రకారం ‘అల్లాహ్
మీ కొరకు అనుగ్రహించిన అనుమతిని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి’ అని ఉంది. [ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ మరియు ముస్లిం నమోదు చేసినారు]

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ ఒక ప్రయాణంలో ఉండగా, ప్రజలు ఒక వ్యక్తి చుట్టూ గుమిగూడి అతనికి ఎండ వేడిమి మరియు తీవ్రమైన దాహం నుండి నీడ కల్పిస్తున్నట్లు చూశారు. ఆయన, 'అతనికి ఏమైంది?' అని అడిగారు. వారు, 'అతను ఉపవాసంలో ఉన్నాడు' అని చెప్పారు. అప్పుడు ఆయన ఇలా అన్నారు: ప్రయాణం లో ఉపవాసం పాటించడం పుణ్యప్రదము మరియు తఖ్వా కాదు, అల్లాహ్ మీ కొరకు అనుగ్రహించిన అనుమతిని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి.

http://www.sunnah.global/hadeeth/te/show/4503